# నీ నవ్వు..!

రామదుర్గం మధుసూదన రావు



**కవిత:** నీ నవ్వు..!

**రచన:** రామదుర్గం మధుసూదన రావు

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: ఏప్రిల్ 2015

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=5550

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# నీ నవ్వు..!

నిశ్శబ్దం పరిచిన నీడలో
నా ఉనికి మాయమవుతున్న వేళ
నాలోని నిన్ను చూపిన దివిటీ... నీ నవ్వు!

కలలు కొడిగట్టిన కళ్ళల్లో
కన్నీటి బిందువు ఇంకుతున్న వేళ
సంతోష సింధువై ప్రవహించింది... నీ నవ్వు!

ఏకాంత శిలువను మోస్తూ
వాసంత వాసాన్ని మనసు వీడుతున్నవేళ
ప్రశాంత పవనంలా నిమిరింది... నీ నవ్వు!

వేకువ కలువల్లా... వెన్నెల తరగల్లా
రవళించిన భాషలా... రేపటి ఆశలా
బతుకుకు ఓ భరోసాలా... బతికించే శ్వాసలా... నీ నవ్వు!

– రామదుర్గం మధుసూదనరావు
మొబైల్ నం: 9912199557

For Latest Telugu Books - Visit now:
Kinige.com